ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



విదేశీ కరెన్సీ పేరుతో బురిడీ

- న్యూస్ పేపర్ల కాగితాల కట్ట చేతిలో పెట్టి రూ.4.50 లక్షలతో ఉడాయించారు
- 2 గంటల్లో ముఠాను పట్టుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కృష్ణమోహన్

6

నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- లేదంటే బాణాసంచా గోడౌన్లు సీజ్ చేస్తాం
- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప కలెక్టరేట్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): బాణాసంచా గోడౌన్లలో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనలు తదితర అంశాలపై ఎస్పీ షెల్కే నచికేతన్ విశ్వనాథ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడుతో కలసి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, అన్ని రకాల భద్రతా చర్యలు పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీచేసిన విధివిధానాలను తప్పక పాటించాలన్నారు. రెవెన్యూ, పోలీసు, ఫైర్, విద్యుత్ శాఖలు అలర్ట్‌గా ఉండాలన్నారు. అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్ పర్మిషన్లు తదితర అంశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. అనుమతులు లేకుండా బాణాసంచా గోడౌన్లు కనబడితే వెంటనే సీజ్ చేయాలన్నారు. లోకల్ క్రాకర్స్ తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, సాయిశ్రీ, చిన్నయ్య, చీఫ్ ఫైర్ ఆఫీసర్ సాయి ధర్మారావు, అడిషనల్ కేఎంసీ కమిషనర్ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన జీఎస్టీపై అవగాహన పెంచాలి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప కలెక్టరేట్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. జిల్లాలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై చేస్తున్న అవగాహన కార్యక్రమాల అమలు తీరుపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ మంగళవారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, జిల్లా జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి జి.సుమతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న జీఎస్టీ ధరల తగ్గింపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గిన ధరల వివరాలను, ఎంత మేరకు ఆదా ఉంటుందనే విషయాలను ప్రజలకు తెలపాలన్నారు. ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, కంపెనీల అసోసియేషన్ల వారితో మైదుకూరు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 10, 11 తేదీల్లో కడప కళాక్షేత్రంలోని ప్రాంగణంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాల ప్రదర్శన, సేల్స్ నిర్వహణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి నాగరాజు, డ్వామా, డీఆర్డీఏ పీడీలు ఆదిశేషా రెడ్డి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



జీవిత ఖైదు పడిన నిందితుడు నాగయ్య

గాలివీడు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపగుడిపల్లె గ్రామం నల్లాబత్తినవాండ్లపల్లె వాసి రాజుపాలెం నాగయ్య (74)కు తన తమ్ముడు సుబ్బరాయుడును హత్య చేసిన కేసులో జీవిత ఖైదును విధిస్తూ రాయచోటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. 2022 జూన్ 14న మల్లేశ్వరస్వామి మొక్కుబడి సందర్భంలో గండిమడుగు వద్ద మేక నరికే విషయంలో అన్నదమ్ముల మధ్య వాగ్వాదం జరిగింది. అదేరోజు సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామంలోకి వెళ్లి తమ్ముడు సుబ్బరాయుడుపై నాగయ్య వేట కొడవలితో దాడి చేయగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై గాలివీడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. మంగళవారం రాయచోటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.కృష్ణన్‌కుట్టి ఆధ్వర్యంలో విచారణ జరిపి నిందితుడు నాగయ్యకు 326 ఐపీసీ కింద 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమానా, 302 ఐపీసీ కింద జీవిత ఖైదుతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు.

బైకు చేతికొస్తే.. బలాదూర్..!

- మైనర్ల యమా స్పీడ్ డ్రైవింగ్
- వచ్చీరానీ డ్రైవింగ్‌తో ప్రమాదాలు
- జరిమానాలు, కౌన్సెలింగ్‌తో మార్పు రాని వైనం
- పిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత అంతంతే

కడప క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వారికి 15 ఏళ్లు కూడా ఉండవు. బండిని బ్యాలెన్స్ చేయడమే చేతకాదు. ఎదురుగా మనిషో, వాహనమో వచ్చినా అదుపు చేయలేరు. అయినా సరే.. వీరి చేతికి బండి దొరికితే యమా స్పీడ్‌గా రోడ్లపై చక్కర్లు కొడుతున్నారు. 18 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్సు అర్హత ఉంటుంది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ బండ్లు వచ్చాక చిన్నపిల్లలు సైతం నడుపుతున్నారు. స్పీడ్ లేని బండ్లు నడిపితే ఎలాంటి ముప్పు ఉండదు. కానీ స్కూటీలతో పాటు పెద్ద పెద్ద వాహనాలు వీరు తోలడమే కాక మరో ఇద్దరు, ముగ్గురు, నలుగురు... ఒక్కోసారి ఐదుగురిని కూడా ఎక్కించుకుని తిప్పుతున్నారు. తల్లిదండ్రులే పిల్లలకు బండ్లు ఇస్తున్నారు. జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 15 నుంచి 17 సంవత్సరాల వయసు ఉంటుంది. కళాశాలలకు చాలామంది బైకులపైనే వెళుతున్నారు. ఇటీవల దేవునికడప వద్ద బైకు అదుపు తప్పి కాల్వలో పడి ఓ బాలుడు చనిపోయాడు. ఇలా ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి కడుపుకోతే. వాహనాలు నడుపుతున్న మైనర్లను పోలీసులు పట్టుకుని బండ్లను స్టేషనుకు తరలించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేసినా.. వారిలో మార్పు కనిపించడం లేదు. కేవలం కడప టౌన్‌లోనే రోజుకు మైనర్ డ్రైవింగ్ బండ్లు 30, 40 పట్టుబడుతున్నాయి. వీరు బండి నడిపే విధానం చూసి రోడ్లపై నడిచి వెళ్లేవారు ఇతర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

వచ్చీరాని డ్రైవింగ్‌తో ప్రమాదాలు

చాలా మంది తల్లిదండ్రుల అతి గారాబం, పిల్లలకు ఏ లోటు రాకూడదనే ఉద్దేశ్యంతో వారి చేతికి బండ్లు ఇస్తున్నారు. దీంతో వారు స్నేహితులతో కలిసి వచ్చీరాని డ్రైవింగ్‌తో వెళుతున్నారు. కొంతమంది ఆ బండిపై విన్యాసాలు చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. అదుపు తప్పి ఎదురుగా ఉన్న వారిని ఢీకొట్టడం, లేదా తమకు తాముగా పడిపోవడం తరచూ జరుగుతోంది. వీటిలో అధిక శాతం పోలీసుస్టేషన్ల వరకు వెళ్లకుండానే సర్దుబాటు చేసుకుంటున్నారు.

తల్లిదండ్రుల్లో మార్పురావాలి



వాహన తనిఖీలు చేపడుతున్నప్పుడు రోజుకు దాదాపు 30 మంది పట్టుబడుతున్నారు. వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేసినా జరిమానా విధించినా మళ్లీ పిల్లోడికి వాహనాలు ఇస్తున్నారు. మొదట తల్లిదండ్రుల్లో మార్పు రావాలి. పిల్లలకు ఎంత చెప్పినా తెలిసీ తెలియని వయసు కాబట్టి వారికి అర్థం కాదు. చాలా మంది జూనియర్ కళాశాలలకు ద్విచక్ర వాహనాల్లోనే వెళుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైనర్ల డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపడతాం.

- జావీదు, కడప ట్రాఫిక్ సీఐ





ద్విచక్ర వాహనాల్లో వెళుతున్న మైనర్లు

తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి

ఉన్నది ఒక్కడే కొడుకనో.. ఎదురింటి పిల్లోడు బండి తెచ్చాడనో.. కొడుకు అడిగాడనో ఖరీదైన బండ్లు తెచ్చి వారికి ఇస్తే... తెలిసీ తెలియని వయసు కావడంతో హీరోయిజం చూపుతూ బండి నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగి అంగ వైకల్యానికి గురైతే ఆ పిల్లలు, తల్లిదండ్రులు జీవితాంతం బాధపడాల్సి వస్తుంది. ఒకవేళ ప్రమాదంలో మృత్యువాత పడితే జీవితాంతం ఆ కుటుంబాలకు కడుపు కోత తప్పదు. మైనర్లకు బండ్లు ఇవ్వకుండా ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.

రింగు రోడ్డుపై బైక్ రైడింగ్

కడపనగరంలోని రింగు రోడ్డులో రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజాము 3 వరకు బైక్‌పై యువకులు ముగ్గురు లేక నలుగురితో కలిసి రైడింగ్ చేస్తున్నారు. కొంత మంది బైకులతో విన్యాసాలు చేస్తున్నారు. ఇర్కాన్ సర్కిల్ నుంచి దేవునికడప రోడ్డు అలాగే అక్కడ నుంచి బెంగళూరు రోడ్డు, అలంఖాన్‌పల్లె రోడ్డు, రిమ్స్ తదితర ప్రాంతాల్లో రాత్రుళ్లలో నిర్మానుష్యంగా ఉండడంతో యువత అక్కడ బైకులలో తిరుగుతున్నారు. రాత్రివేళ పోలీసులు గస్తీ అంతంత మాత్రమే ఉండడంతో యువత రెచ్చిపోతున్నారు. పోలీసులు కాస్త రింగురోడ్డుపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

గతంలో నెలపాటు బండ్లు వదల్లేదు

గతంలో ఎస్పీగా పనిచేసిన సిద్దార్థ్ కౌశల్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. వందల సంఖ్యలో బండ్లు పట్టుకున్నారు. నెలరోజుల పాటు బైకులు వదలకుండా పోలీస్ పరేడ్ మైదానంలోనే ఉంచేశారు. పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టారు. దీంతో కొద్దిరోజుల వరకు పిల్లలు బండ్లు తోలకుండా ఉన్నారు. మరలా షరా మామూలే అన్నట్లుగా ఎక్కడ చూసినా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ కనిపిస్తున్నారు. అధికారులు మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఎస్పీని కలిసిన వైఎస్ వివేకా కుమార్తె, అల్లుడు

కడప క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కలిశారు. 2019 మార్చిలో తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి పులివెందులలోని ఇంట్లోనే దారుణ హత్యకు గురయ్యారని, ఈ కేసును ఛేదించేందుకు అప్పట్లో సిట్‌ను ఏర్పాటు చేశారని ఆమె ఎస్పీకి వివరించారు. అనంతరం ఈ కేసు సీబీఐకి వెళ్లడంతో వారు దర్యాప్తు చేశారని, తన తండ్రి హత్య కేసుకు సంబంధించి పోలీసు శాఖ సహకరించాలని ఎస్పీని కోరారని తెలిసింది. అలాగే వివేకా హత్యకేసుకు సంబంధించిన సాక్షులు వరుసగా మృతి చెందిన విషయాన్ని కూడా వారు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారని సమాచారం.

ఘనంగా వాల్మీకి జయంతి



వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అన్నారు. యుగాలు మారినా ఆదర్శంగా నిలిచే కావ్యాన్ని వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాశ్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్ఐలు శివరాముడు, టైటస్, శ్రీశైలరెడ్డి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆదర్శనీయులు వాల్మీకి మహర్షి : డీఆర్వో

కడప కలెక్టరేట్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మానవ సంబంధాలు, కుటుంబ విలువల సారాంశాన్ని అపురూపమైన రామాయణ గ్రంథంగా సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి భావితరాలకు ఆదర్శనీయులని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా డీఆర్వోతో పాటు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్, ఎస్సీ వెంకటపతి, జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ భారతీయ చరిత్రలో సంస్కృతంలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయిందన్నారు. ఆ ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించడం సంతోషకరమన్నారు.

ఖత్తర్‌లో గాలివీడు వాసి మృతి



పఠాన్ ఫయాజ్ (ఫైల్)

గాలివీడు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బతుకుదెరువు కోసం ఖత్తర్‌కు వెళ్లిన పఠాన్ ఫయాజ్ (29) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికుల కథనం మేరకు... గాలివీడు పట్టణం గేటు నాలుగు రోడ్ల కూడలి వద్ద నివాసం ఉంటున్న అజీజ్‌ఖాన్‌కు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు పఠాన్ ఫయాజ్ బతుకుదెరువు కోసం ఖత్తర్ వెళ్లాడు. అయితే హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఫయాజ్ మృతి చెందినట్లుగా మంగళవారం కుటుంబ సభ్యులకు సమాచారం రావడంతో ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. తమకు చేదోడువాదోడుగా ఉండే కొడుకు మృతి చెందడంతో జీర్ణించుకోలేని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. కాగా ఫయాజ్‌కు ఏడాది కిందటే పెళ్లి అయింది. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం





కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు, సీతారాముల కల్యాణం చేస్తున్న అర్చకులు

ఒంటిమిట్ట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కోదండరామాలయంలో సీతారాముల పౌర్ణమి కల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామునే అర్చకులు మూలవిరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణవేదికపై ఆశీనులు చేశారు. ఆలయ అర్చకులు శ్రావణ్‌కుమార్, వీణారాఘవాచార్యులు, పవన్‌కుమార్‌లు వేదమంత్రాల మధ్య మాంగల్యధారణ కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. కార్యక్రమంలో టీటీడీ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

పేలవంగా..

- తీరు మారని జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం
- మహిళా, సాంఘిక సంక్షేమ కమిటీల చైర్‌పర్సన్లు డుమ్మా



జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి

కడప, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి దిశ నిర్దేశం చేయాల్సిన జడ్పీటీసీ సభ్యులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని ఎప్పటిలాగానే పేలవంగా నిర్వహించారు. మహిళా, సాంఘిక సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్లు జె.శారద(జడ్పీ వైస్ చైర్‌పర్సన్), సి.పుష్పలత (చిట్వేలి జడ్పీటీసీ) హాజరు కాలేదు. అలాగే 50 మంది జడ్పీటీసీలలో దాదాపు సగం మంది డుమ్మా కొట్టారు. జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఒక్కొక్కటి కాకుండా రెండు, మూడుకలిపి ఒకేసారి నిర్వహించారు. కాగా.. ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలుపొందిన పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డిని గ్రామీణ అభివృద్ధి స్థాయి సంఘంలోను, ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడు ముద్దు క్రిష్ణారెడ్డిని పనుల స్థాయి సంఘంలోను చేర్చారు.

సమస్యలపై అరకొరగా చర్చ

జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలలో ప్రజాసమస్యలపై అరకొరగా చర్చ సాగించారు. జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి మాట్లాడుతూ బద్వేలు, గోపవరం, బి.మఠం, పోరుమామిళ్ల మండలాల్లో జడ్పీ షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలన్నారు. చక్రాయపేట మండలంలోని ఎర్రగుడిపాడు సీపీడబ్ల్యుఎస్ స్కీంకు ట్రాన్సఫార్మర్‌ను ఏర్పాటుచేసి సకాలంలో ప్రజలకు నీరు అందించాలన్నారు. వ్యవసాయ స్థాయి సంఘం చైర్మన్ పిట్టు బాలయ్య యాదవ్ మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభమైందని రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సోమశిల బ్యాక్ వాటర్‌ను ఒంటిమిట్ట చెరువుకు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేంపల్లె జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ గండి పుణ్యక్షేత్రంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినా ఎందుకు టెండర్లను పిలువలేదని ప్రశ్నించారు. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు ఒకటి, రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్నారు. కో-ఆప్షన్ సభ్యుడు కరీముల్లా మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగు పరిచి ఫాగింగ్ యంత్రాలను రిపేరు చేయించి దోమలను అరికట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోరుమామిళ్ల జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ అర్హత ఉన్న వారందరికీ పింఛన్లు ఇవ్వాలని, బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. చక్రాయపేట జడ్పీటీసీ శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరతతో ప్రజలకు అవసరమైన పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సి.ఓబులమ్మ, డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, ఉమ్మడి జిల్లాలోని ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

భాషాపండితులకు పదోన్నతులు

- ప్రస్తుత పాఠశాలలోనే కొనసాగే అవకాశం
- ఉమ్మడి జిల్లాలో 113 మందికి ఉత్తర్వులు

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు తెలుగు, హిందీ భాషా పండితులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కొనసాగుతున్న భాషాపండితులకు కల్పించిన స్కూల్ అసిస్టెంట్ కేడర్ పదోన్నతులు ఈనెల మూడో తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నిర్ణయంతో ఉమ్మడి కడప జిల్లాలో 69 మంది తెలుగు, 30 మంది హిందీ, 13 మంది ఉర్దూ, ఒకరు సంస్కృతం.. మొత్తం 113 మంది భాషాపండితులకు ప్రయోజనం చేకూరింది.

ఉమ్మడి ఏపీలో నిర్వహించిన డీఎస్సీ ద్వారా నియమితులైన భాషా పండితుల్లో కొంతమందికి గతంలోనే గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 పదోన్నతులు కల్పించారు. చివరిగా 2019లో కొంతమందికి పదోన్నతులు ఇచ్చి, మిగిలిన వారిని డీఈవో పూల్‌లో ఉంచేశారు. దీనిపై భాషాపండితులు గత ప్రభుత్వంతో పోరాడినా ఫలితం దక్కలేదు. డీఈవో పూల్‌లో ఉన్న కారణంగా టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ జరిగిన ప్రతిసారి వీరికి బదిలీ తప్పనిసరి అయ్యేది. దీనితో ఎక్కడా రెండేళ్లకు మించి పనిచేయలేక పోయారు సాధారణంగా ఒకచోటకు బదిలీ అయితే ఎనిమిదేళ్ల వరకు అక్కడే పనిచేసుకునే వెసులుబాటు ఎస్జీటీ/స్కూల్ అసిస్టెంట్ కేడర్ టీచర్లకు ఉంది. కానీ డీఈవో పూల్‌లోని భాషాపండితులకు ఈ అవకాశం కల్పించలేదు. ఈ నేపథ్యంలో పట్టభద్ర ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్సీలు ఈ సమస్యను విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఈ మేరకు డీఈవో పూల్‌లో ఉన్న ఉమ్మడి జిల్లా పరిధిలోని 113 మంది తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ పండితులకు అడహక్ బేసిక్ ప్రాతిపదికన పదోన్నతులు కల్పిస్తూ డీఈవో ఎస్.షంషుద్దీన్ ఈనెల 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చారు. దీనివల్ల ఇప్పటికే క్లస్టర్ స్కూళ్ల పరిధిలో పనిచేస్తున్న పండితులు అక్కడే పని చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు క్లస్టర్ స్కూళ్ల పరిధిలో (ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలవరకు) ఎక్కడైనా టీచర్లు సెలవుపెడితే అక్కడికి వెళ్లి బోధించాల్సి వచ్చేది. తాజా పదోన్నతుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్నచోటే పనిచేయాలి. అంతేకాదు వచ్చే ఏడాది నిర్వహించే బదిలీ కౌన్సెలింగ్‌లో మిగిలిన టీచర్లతో పాటు వీరికి అవకాశం కల్పిస్తారు. కాగా ఆరేళ్ల నుంచి పదోన్నతుల కోసం నిరీక్షిస్తున్న తమకు న్యాయంచేసిన ప్రభుత్వానికి వీరు ధన్యవాదాలు తెలిపారు.

ఆకలి కేకలు

- 13 నెలలుగా జీతాల కోసం నిరీక్షణ
- కలెక్టర్, డీపీవో దృష్టికి తీసుకెళ్లినా అందని జీతాలు
- రకరకాల సాకులతో సాగదీస్తున్న పంచాయతీ అధికారులు
- అదిగో ఇదిగో అంటూ నెలల తరబడి సాగదీత
- ప్యూరిఫైడ్ వాటర్ కోసం పట్టణ ప్రజలకు తప్పని ఇక్కట్లు


పీలేరులో మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద తాగునీరు పట్టుకుంటున్న దృశ్యం


పీలేరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

పీలేరు రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పీలేరులోని ప్రభుత్వ మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేసే వర్కర్లు 13 నెలలుగా జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రజాప్రతినిధులు అదిగో ఇదిగో అంటున్నారే కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. జీతాలు రాకపోవడంతో తమ కుటుంబాలు ఎలా గడవాలని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలనే ఆశయంతో పీలేరు పట్టణంలో 26 మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. సుమారు 55 వేల పైచిలుకు జనాభా ఉన్న పట్టణ ప్రజలకు ఉచితంగా ప్యూరిఫైడ్ వాటర్ దశాబ్ద కాలంగా అందిస్తున్నారు. నిత్యం ఇంటికి ఒకట్రెండు 20 లీటర్ల క్యాన్లతో మినరల్ వాటర్ తెచ్చుకుంటున్నారు. పట్టణ ప్రజలు రూ.20 వెచ్చించి ప్రైవేట్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల వద్ద కొనకుండా ఉచితంగా ఇస్తున్న పంచాయతీ మినరల్ వాటర్ ప్లాంట్ల వద్దే తాగునీరు తెచ్చుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 26 మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేసే వర్కర్లకు జీతాలు చెల్లించేవారు. ఇందులో 11 మందికి పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయ నిధుల నుంచి, మిగిలిన 15 మందికి డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ నుంచి నెలవారీ జీతాలు చెల్లించేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందులో కొత్తవారిని నియమించారు. వారికి మూడు నెలలు జీతాలు చెల్లించారు. అనంతరం జీతాలు చెల్లించలేదు.


మూతపడిన మినరల్ వాటర్ ప్లాంట్

నిధులు దుర్వినియోగమయ్యాయని...

పీలేరు మేజర్ గ్రామ పంచాయతీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపణలు రావడంతో మదనపల్లె డీఎల్‌పీవో నాగరాజు అధ్యక్షతన విచారణ కమిటీ వేసి నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించారు. ఇందులో సుమారు రూ.1.50 కోట్లు పక్కదారి పట్టినట్లు అధికారుల విచారణలో తేల్చారు. దీంతో పీలేరు సర్పంచ్ ఎస్.హబీబ్‌బాషా, ఇన్‌చార్జ్ సర్పంచ్ జీనత్ సఫీల చెక్‌పవర్ రద్దు చేశారు. వీరితో పాటు గతంలో ఈవోలుగా పనిచేసిన ముగ్గురిని సస్పెండ్ చేశారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంలో పలు కారణాలు చూపారు. ఇందులో మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేస్తున్న వర్కర్లకు కలెక్టర్, డీపీవో అనుమతి లేకుండానే పంచాయతీ నిధుల నుంచి జీతాలు చెల్లించడం నిధుల దుర్వినియోగంగా గుర్తించారు. దీంతో మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేస్తున్న వర్కర్లకు నెలనెలా ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వకుండా ఆపేశారు. జిల్లా ఉన్నతాధికారులు, పంచాయతీ పాలకవర్గం ఎటువంటి ప్రత్యామ్నాయ మార్గం చూపకుండానే 13 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలెక్టర్ నుంచి పీలేరు పంచాయతీ ఈవో వరకూ అందరి దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి పురోగతి కానరావడం లేదని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నీటిని వాటర్‌ప్లాంట్లను సరిగ్గా తెరవకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.

మరోవైపు పంచాయతీ పాలకవర్గం ఆమోదం మేరకు పట్టణంలోని 26 మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేస్తున్న వర్కర్లకు జీతాల చెల్లింపు కోసం అనుమతి ఇవ్వాలని కోరుతూ కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపారు. అయితే దీనిపై కలెక్టర్ పంచాయతీ నిధుల నుంచి జీతాలు ఇవ్వడం కుదరదని, మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వహణ, విద్యుత్ బిల్లులు, ఆపరేటర్ జీతాలు, ఇతర అవసరాల కోసం మినిమం రుసుం 20 లీటర్ల క్యాన్‌కు వసూలు చేసుకోవాలని బదిలీపై వెళ్లిన కలెక్టర్ చామకూరి శ్రీధర్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. దీంతో వర్కర్ల జీతాల చెల్లింపు విషయం మరింత జటిలంగా మారింది.

పెండింగ్ జీతాలు చెల్లించాలని...

పీలేరు పట్టణంలోని మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేస్తున్న వర్కర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలని కోరుతూ కలెక్టర్‌కు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి లేఖ రాశారు. వర్కర్లను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే పీలేరు అభివృద్ధి కమిటీ మొదటి సమావేశంలోనూ పెండింగ్ జీతాల విషయమై చర్చించారు. అయినా ఇంతవరకు అందులో ఎటువంటి పురోగతి లేదు.

సక్రమంగా మినరల్ వాటర్ అందించాలి...



పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ అందించాలి. వర్కర్లకు రావాల్సిన పెండింగ్ జీతాలు ఇప్పించడం కోసం ప్రత్యేక చొరవ చూపుతాం. వర్కర్లు ఇబ్బంది పడాల్సిన అవసరం రానివ్వం. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది.

- ఆనందస్వామి, టీడీపీ నేత, పీలేరు.

ఎమ్మెల్యేతో చర్చిస్తాం...



మినరల్ వాటర్ ప్లాంట్లలో పనిచేస్తున్న వర్కర్ల పెండింగ్ జీతాలు చెల్లించేలా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో చర్చిస్తాం. వీలైనంత త్వరగా జీతాలు అందించడం కోసం ప్రత్యేక చొరవ చూపుతాం. వర్కర్ల ఇబ్బందులు అర్థం చేసుకోగలం. త్వరలోనే న్యాయం చేసేందుకు ముందుకు పోతాం.

-కలప రవి, ఏఎంసీ డైరెక్టర్, జనసేన జిల్లా కార్యదర్శి, పీలేరు.

వాల్మీకి రామాయణం అందరికీ ఆదర్శం

జయంతి వేడుకల్లో అదనపు ఎస్పీ వెంకటాద్రి


మాట్లాడుతున్న అదనపు ఎస్పీ వెంకటాద్రి

రాయచోటిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి మహర్షి రచించిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శనీయమని అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుగాలు మారినా చెక్కుచెదరని కుటుంబ విలువలు, ధర్మం, మానవ సంబంధాలను బోధించే ఉన్నతమైన ఆదర్శ కావ్యంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి సమాజానికి అందించారన్నారు. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకోవాలని, ధర్మబద్ధంగా జీవించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎం.పెద్దయ్య, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణరెడ్డి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, డీపీవో సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పించారు.

రాష్ట్ర పోటీలకు మట్లి పెద్దూరు విద్యార్థి


పవన్‌కుమార్‌ను అభినందిస్తున్న దృశ్యం

వీరబల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మట్లి పెద్దూరు విద్యార్థి పెద్దివీటి పవన్‌కుమార్ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయన్న, ఫిజికల్ డైరెక్టర్ జగదీశ్వరయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పెద్దివీటి పవన్‌కుమార్‌ను, పీడీ జగదీశ్వరయ్యను మంగళవారం పాఠశాలలో అభినందించారు.

చెస్‌లో కన్నెమడుగు విద్యార్థుల ప్రతిభ



జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

తంబళ్లపల్లె, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె డివిజన్ స్థాయి చెస్ పోటీల్లో కన్నెమడుగు హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పీడీ ఖాదర్‌బాష తెలిపారు. మంగళవారం సీటీఎం హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో చెస్ పోటీలు నిర్వహించారు. సుమారు 15 మండలాల నుంచి విద్యార్థులు పాల్గొనగా వీరిలో కన్నెమడుగు హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థిని కే.వర్షిత, 8వ తరగతి విద్యార్థిని కె.ధరణి సత్తా చాటి జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. వాలీబాల్ బాలికల విభాగం అండర్-14లో స్వాతి, ఇందుప్రియ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, హెచ్ఎం మదన్‌మోహన్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయికి కొత్తపేట విద్యార్థిని

పుల్లంపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి అండర్-19 బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు మండల పరిధిలోని కొత్తపేట జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని బి.హారిక ఎంపికైనట్లు పీడీలు బాలశేఖర్, సాయిరాం తెలిపారు. మంగళవారం మైదుకూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో తూర్పు గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఆలీ అక్బర్, ఉపాధ్యాయ బృందం హారికను అభినందించారు.

శ్రీగంధం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు


నిందితుల అరెస్టు చూపుతున్న అటవీశాఖ అధికారులు

మదనపల్లె టౌన్/బి.కొత్తకోట అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలం మొగసాలమర్రి గ్రామం వద్ద అక్రమంగా శ్రీగంధం చెక్కలను కలిగి వున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎఫ్ఆర్‌వో జయప్రసాదరావు తెలిపారు. సోమవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు హార్సిలీహిల్స్ ఎఫ్ఎస్‌వో శివకుమార్ ఆధ్వర్యంలో మొగసాలమర్రి వద్ద తనిఖీ చేపట్టారు. ఇందులో అదే గ్రామానికి చెందిన జి.శ్రీనివాసులు, ఇట్నేనివారిపల్లెకు చెందిన టి.శివకుమార్ వద్ద రూ.35 వేలు విలువైన 10.3 కిలోల శ్రీగంధం చెక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. దాడుల్లో ఎఫ్‌బీఓలు జయరామ్, సుమిత, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో మెకానిక్ పోస్టులు

- *దరఖాస్తు చేసుకోండి : డిపో మేనేజర్*

రాయచోటిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాయచోటిలోని ఆర్టీసీ డిపోలో అదనపు మెకానిక్‌లుగా కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేసేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాయచోటి డిపో మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటీఐ డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ ట్రేడ్లలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు రాయచోటి డిపోలో అదనపు మెకానిక్‌లుగా కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేసేందుకు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రాయచోటిలోని డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఆటో చోరీ కేసులో నిందితులకు జైలు


ఆటో చోరీ కేసులో శిక్షపడ్డ నిందితులతో పోలీసులు

పుల్లంపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : పుల్లంపేటలోని బైపాస్ రోడ్డులో 2020లో జరిగిన ఆటో చోరీ కేసులో నిందితులకు జైలుశిక్ష విధిస్తూ నందలూరు మేజిస్ట్రేట్ ఉదయ్‌ప్రకాష్ తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. బైపాస్ రోడ్డులోని నాయుడు హోటల్ దగ్గర నిలిపి ఉంచిన ఆటో దొంగిలించినట్లు అప్పట్లో కేసు నమోదైంది. అప్పటి ఎస్ఐ నిందితులను పట్టుకుని కోర్టులో హాజరుపరచగా విచారణ అనంతరం కడపకు చెందిన సయ్యద్, అబ్దుల్లాకు ఏడాది జైలుశిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

కలకడ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రమణయ్య (65) మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మండలంలోని గోపాలపురం వాసి రమణయ్య టమోటా తోట వద్ద పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తుండగా చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై బాటవారిపల్లి హంద్రీనీవా కాలువ వద్ద పీలేరు వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ ఆయనను 108లో పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


సీటీఎం హైస్కూల్‌లో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

మదనపల్లె అర్బన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. బుధవారం సీటీఎం హైస్కూల్‌లో మదనపల్లె డివిజన్ స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రారంభించారు. అండర్-14, 17 బాలబాలికల కబడ్డీ, చెస్ పోటీలు నిర్వహించారు. డివిజన్‌లో సుమారు 900 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సీటీఎం హైస్కూల్ హెచ్ఎం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఇక్కడ విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో మదనపల్లె డివిజన్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భద్రయ్య, శివశంకర్, దిలీప్, నరేష్, మహేంద్రనాయక్, బాలాజీ, విజయ్ కుమార్ సుధాకర్, లక్ష్మీ, భారతి పాల్గొన్నారు.

దశాబ్దాల శ్మశాన వాటిక సమస్య పరిష్కారం


గ్రామస్థులు, నాయకులతో చర్చిస్తున్న తహసీల్దారు శివకుమార్

పీలేరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సభ్యుల చొరవ, తహసీల్దారు కృషితో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తలపుల పంచాయతీ దళితవాడ శ్మశాన వాటిక సమస్య మంగళవారం పరిష్కారమైంది. గతంలో శ్మశాన వాటిక కోసం తమ గ్రామానికి దూరంగా గుట్టల్లో స్థలాన్ని కేటాయించారని, అక్కడకు చేరుకోవడమే కాకుండా అంత్యక్రియలు నిర్వహించేందుకు కష్టంగా ఉందంటూ దళితవాడ వాసులు దశాబ్దాలుగా అధికారులను కోరుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బోదేషావలి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పీలేరు రెవెన్యూ అధికారులు శ్మశాన వాటిక ఏర్పాటు కోసం తలపుల పరిసరాల్లో అనువైన స్థలం కోసం పరిశీలన జరిపారు. దళితవాడ సమీపంలోనే, తలపుల-యల్లమంద ప్రధాన రహదారికి ఆనుకుని సర్వే నెంబర్-882లో 30 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. తహసీల్దారు శివకుమార్, డీవీఎంసీ సభ్యుడు బోదేషావలి, ఆర్ఐ మురగయ్య, వీఆర్వో శ్రీనివాసులు, టీడీపీ నేత అబ్బవరం అమరనాథరెడ్డి గ్రామస్థులతో మంగళవారం చర్చించి వారిని ఒప్పించారు. ఈ సందర్భంగా తహసీల్దారు శివకుమార్ మాట్లాడుతూ త్వరలోనే శ్మశాన వాటిక కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకుంటామని, అనుమతులు వస్తూనే ప్రహరీ, దారి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. తమ గ్రామ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నందుకు గ్రామస్థులు అధికారులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విదేశీ కరెన్సీ పేరుతో బురిడీ

- న్యూస్ పేపర్ల కాగితాల కట్ట చేతిలో పెట్టి రూ.4.50 లక్షలతో ఉడాయించారు
- 2 గంటల్లో ముఠాను పట్టుకున్న పోలీసులు


నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ కృష్ణమోహన్

రాయచోటిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాయచోటి పట్టణంలో విదేశీ కరెన్సీ పేరుతో ఓ వ్యక్తిని బురిడీ కొట్టించి న్యూస్ పేపర్ల కట్టను గుడ్డలో కట్టి అతడి చేతిలో పెట్టి రూ.4.50 లక్షలతో ఓ చీటింగ్ ముఠా ఉడాయించింది. ఫిర్యాదు అందిన 2 గంటల్లో ఢిల్లీకి చెందిన ముఠాను రాయచోటి అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ వివరాలు తెలిపారు. ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన షేక్ హరూన్, ఇరాజ్, నూర్ మహమ్మద్‌ఖాన్‌లు ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో పలు రకాల చీటింగ్‌లకు పాల్పడుతూ అమాయకులను మోసం చేసే వారని తెలిపారు. ముఠా సభ్యులు ముగ్గురు కలిసి మంగళవారం రాయచోటి పట్టణంలోని షాపుల వద్దకు వెళ్లి ఏదో ఒక వస్తువు కొనుగోలు చేయడంతో పాటు హిందీలో వారితో మాట్లాడుతూ పరిచయం పెంచుకుని మా వద్ద దుబాయ్ కరెన్సీ నోటు 100 రూపాయలవి ఉన్నాయని, ఒక్క నోటు విలువ ఇండియాలో 2400 ఉంటుందని, మా దగ్గర ఎక్కువ మొత్తంలో నోట్లు ఉన్నాయని, ఇండియా డబ్బు వెయ్యి రూపాయలు ఇస్తే దుబాయ్ కరెన్సీ వంద నోటు ఇస్తామని షాప్ యజమానులను నమ్మిస్తారన్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు దారుడు ఈ చీటింగ్ ముఠా మాయమాటలు నమ్మి అరగంట వ్యవధిలోనే రూ.4.50 లక్షలు డబ్బులు సమకూర్చుకొని నిందితులు చెప్పినట్లు కడప రింగు రోడ్డు వద్దకు వెళ్లగా అక్కడ షాపు వద్దకు వచ్చిన వ్యక్తితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కలిసి ఫిర్యాదుదారుడి వద్ద నుంచి డబ్బులు తీసుకుని అప్పటికే వారి వద్ద సిద్ధంగా ఉంచుకున్న న్యూస్ పేపర్ల కట్టను లుంగీలో కట్టి అతడి చేతిలో పెట్టి అక్కడ నుంచి జారుకున్నట్లు తెలియజేశారు. పేపర్ల కట్టకు రెండు వైపులా రెండు విదేశీ కరెన్సీ నోట్లు పెట్టి మోసం చేశారన్నారు. కొద్దిసేపటి అనంతరం ఫిర్యాదుదారుడు వారు ఇచ్చిన కట్టను విప్పి చూస్తే అందులో గుండ్రంగా చుట్టిన న్యూస్ పేపర్ల కట్టతో పాటు రెండు ఒరిజినల్ దుబాయ్ కరెన్సీ నోట్లు తప్ప ఏమీ లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే రాయచోటి అర్బన్ సీఐ వెంకటచలపతి, ఎస్ఐ బాలకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ అమర్‌నాథ్, కానిస్టేబుల్స్ బాబ్జి, రామకృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది శ్రీను, మల్లికార్జునలు గాలింపు ముమ్మరం చేశారని తెలిపారు. నిందితులు సుండుపల్లె రింగు రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అరెస్టు చేసి వారి వద్ద నుంచి 4.50 లక్షల నగదును రికవరీ చేసి కోర్టులో హాజరు పెట్టినట్లు డీఎస్పీ వివరించారు. ఫిర్యాదు అందిన తక్షణం స్పందించి రెండు గంటల్లో నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనపర్చిన సిబ్బందిని డీఎస్పీ అభినందించడంతో పాటు రివార్డుల కోసం ఎస్పీకి విన్నవించినట్లు తెలిపారు.

జవహర్ నవోదయకు దరఖాస్తు చేసుకోండి

రాజంపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలం నారంరాజుపల్లె (ఆకేపాడు) జవహర్ నవోదయలో 2026-27 విద్యా సంవత్సరంలో 9, 11వ తరగతిలో చేరే విద్యార్థులు ఈనెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.గంగాధరన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 2025-26 సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 8వ తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు 2026 ఫిబ్రవరి 7వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు నవోదయ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

మద్దినాయనిపల్లెలో బెల్ట్‌షాపుపై దాడులు

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

ములకలచెరువు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దినాయనిపల్లెలో మంగళవారం బెల్ట్‌షాపుపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తలారీ సుధాకర్(55)ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఎక్కడైనా బెల్ట్‌షాపులు పెట్టి మద్యం అమ్మితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పాఠశాలలకు.. స్వచ్ఛాంధ్ర రాష్ట్ర పురస్కారాలు


కడప జిల్లా గుండ్లకుంటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు స్వచ్ఛ అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

స్వచ్ఛాంధ్ర రాష్ట్రస్థాయి పురస్కారాలు ఉమ్మడి కడప జిల్లాలోని మూడు పాఠశాలలకు దక్కాయి. సంబంధిత అధికారులు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నారు.



పుల్లంపేటలోని బాలుర ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ కాంప్లెక్స్‌కు స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకుంటున్న అధికారులు

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

● తపాల ప్రధాన కార్యాలయ సూపరింటెండెంట్ రాజేశ్



కడప మారుతీనగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ పోస్టల్ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 6 నుంచి 10 వర కు కడప డివిజను వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కడప తపాల ప్రధాన కార్యాలయ సూపరింటెండెంట్ రాజేశ్ కోరారు. మంగళవారం స్థానిక తపాల ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. ఈక్యాంపులను వివిధ పోస్టాఫీసులు, ఎంపిక చేసిన ప్రభుత్వ ప్రదేశాల్లో (పాఠశాలలు, నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు) ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు తమ నివాసాలకు దగ్గరగా ఉన్న ఆధార్ సేవలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో కడప ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, 10, 11న కడప బాలికల ఉర్దూ పాఠశాలలో, 13, 14న కడప అల్మాస్‌పేట, సాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆధార్ నమోదు సేవలు ఉంటా యన్నారు. ఇందులో 5 నుంచి 7 సంవత్సరాలు, 15 నుంచి 17 సంవత్సరాలు వయసు గల పిల్లలకు ఉచితంగా బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలందిస్తారన్నారు. ప్రజలందరూ తప్పక సరిచేసుకోవాలని కోరారు.

ప్రమాద రహిత డ్రైవర్లుగా పేరు తెచ్చుకోండి

● డ్రైవర్ల శిక్షణ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి



కడప మారుతీనగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో విధులు నిర్వహించే ప్రతి డ్రైవరు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధతో బస్సులు నడిపి ప్రమాద రహిత డ్రైవర్లుగా పేరు తెచ్చుకోవాలని ఆర్టీసీ కడప రీజనల్ మేనేజరు గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ఎం కార్యాలయంలో గల సభాభవనంలో డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం ప్రమాదాల నివారణకు పంచసూత్రాలను డ్రైవర్లకు బోధించారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

● ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

చెన్నూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ఉద్యోగులు మాత్రమే కాదని సమాజ నిర్మాతలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప నగరం గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న మెగా డీఎస్సీ -2025 నూతన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యకు ప్రాధాన్యం ఇచ్చి తొలి సంతకం మెగా డీఎస్సీపై చేయడం విద్యాభివృద్ధిపై ఆయన నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషితో కేవలం 150 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి కావడం రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా అభివర్ణించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత, నైతిక విలువలు పెంచిమంచి పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. డిజిటల్ క్లాస్‌రూమ్స్‌స్మార్ట్ బోధన పద్ధతులతో విద్యారంగంలో సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ డాక్టర్ షంషుద్దీన్, ఏపీసీ నిత్యానందరాజులు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సాంబశివారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, ఎంఈఓలు వెంకటేష్, సుభాషిణి, రఫీక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం ముఖ్యం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సీకేదిన్నె, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సంపూర్ణాభివృద్ధికి మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని జిల్లా ఏపీసీ నిత్యానందరాజులు తెలిపారు. చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతుల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు జిల్లా జీసీడీవో దార్ల రూతు ఆరోగ్యమేరీ మానసిక ఆరోగ్యం, ఆహార అలవాట్లపై మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్ప, డాక్టర్ నాగభూషణంలు మానసికంగా, ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. అదే విధంగా మంచి ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత, క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవో వీరేంద్ర, ఏఎస్‌వో సంజీవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు గంగాధర్ ఉమామహేశ్వరి, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంకాల శైలజకు గోల్డ్‌మెడల్



శైలజను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్రనాథ్

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కడప ప్రభుత్వ పురుషుల కళాశాల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ విద్యార్థిని అంకాల శైలజకు (ఎంకాం 2022-24 బ్యాచ్) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ బయపురెడ్డి విద్యార్థిని అభినందించారు.

ఆర్టీపీపీ కాలుష్యం నుంచి కాపాడండి

● ఏపీ జెన్‌కో డైరెక్టర్‌కు కలమల్లవాసుల వినతి



జెన్‌కో డైరక్టర్‌ను కలిసిన కలమల్లవాసులు

ఎర్రగుంట్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆర్టీపీపీ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్ కాలుష్యం నుంచి తమను రక్షించాలని కలమల్లవాసులు ఏపీ జెన్‌కో థర్మల్ డైరెక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఆర్టీపీపీకి వచ్చిన సందర్భంగా వారు ఆయను కలిసి ఇక్కడ నెలకొన్న సమస్యలను విన్నవించారు. ఆర్టీపీపీ నుంచి వచ్చే బూడిదతో ఇళ్లలో సర్వం కలుషితమవుతున్నాయని, వీటివల్ల అనేక రకాల జబ్బులు వస్తున్నాయన్నారు. శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు, కళ్ల దురదలు రోజురోజుకు అధికమవుతున్నాయన్నారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక ఎక్కడ పడితే అక్కడ బూడిదను డంపింగ్ చేయడం, లోడింగ్ అన్‌లోడింగ్ చేస్తుండడంతో కాలుష్యం పెరుగుతోందన్నారు. ఆర్టీపీపీలోని 600 మెగావాట్ల నుంచి కెమికల్ కాలుష్యాన్ని వంకలోకి వదలడంతో అది ఇళ్లలోకి వస్తోందన్నారు. ఆర్టీపీపీ చుట్టూ ఉన్న కాలుష్యం, వాటివల్ల కలిగే నష్టాలు, కష్టాలపై ఫొటోలతో సహా డైరెక్టర్‌కు వివరించారు. ఇక రాత్రిపూట కారుచీకటి ఉన్నందున వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు తరచు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధుల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని కలమల్లవాసులు పేర్కొన్నారు.

ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏపి జెన్‌కో థర్మల్ డైరెక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డిని 1535 యూనియన్ నాయకులు మంగళవారం కలిశారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీఈ వాసుదేవరావు, ఎస్ఈలు సోమశేఖర్‌రెడ్డి, క్రిష్ణమోహన్‌రెడ్డి, యూనియన్ నాయకులు రామక్రిష్టారెడ్డి, మహేశ్వరరెడ్డి, రమణయ్య, జనార్దన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చెన్నకేశవులు, మధుసూ దన్‌రావు, సురేంద్రబాబు డైరెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

జీఎస్టీ వైద్య ఫలాలు పేదలకు అందాలి



సంధ్య సర్కిల్ వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యశాఖ అధికారులు, సిబ్బంది

కడప కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జీఎస్టీ ఫలాలు పేదలతో పాటు అన్ని వర్గాలకు అందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి సంధ్య సర్కిల్ వరకు సాగి అక్కడ ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలు పేదలతో పాటు అన్న వర్గాలకు మరింత అందుబాటులోకి వైద్య సేవలు వచ్చాయన్నారు. వ్యక్తిగత ఆరోగ్య భవిత బీమా పాలసీ ప్రీమియంపై 18శాతం నుంచి పన్ను పూర్తిగా తగ్గిందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల మందులపై, డయాగ్నోస్టిక్ టెస్ట్ కిట్స్‌పై కూడా పన్ను జీరో శాతం చేశారన్నారు. ఈ సమాచారంపై వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనరు పద్మావతి, డాక్టర్లు శశిభూషణ రెడ్డి, ఉమా మహేశ్వరకుమార్, రవిబాబు, వెంకటచంద్రారెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసరు, డెమా భారతి, డీఎంవో మనోరమ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విషద్రావణం తాగి యువకుడు మృతి

దువ్వూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంజీవరెడ్డిపల్లెకు చెందిన ఇరగంరెడ్డి రామమోహన్‌రెడ్డి (29) గడ్డి మందు తాగి మృతి చెందినట్లు ఏఎస్ఐ భూషణం తెలిపారు. బీటెక్ చదివిన రామమోహన్‌రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం, అనారోగ్య కారణాలతో ఈనెల 5వ తేదీ విషద్రావణం తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమ్మిత్తం కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుని తండ్రి అంకిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

అనారోగ్యంతో సీఐ మృతి

● అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

ముద్దనూరు అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో అనారోగ్యంతో మృతి చెందిన సీఐ జాన్సన్‌బాబురావు(49)కు మంగళవారం ముద్దనూరులో పోలీసులు అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జాన్సన్‌బాబురావు స్వగ్రామం ముద్దనూరు మండలం నల్లబల్లె గ్రామం. 2002 సంవత్సరంలో ఎస్ఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తరువాత సీఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో తాత్కాలికంగా వీఆర్‌లో ఉన్నారు. మృతదేహాన్ని సొంతగ్రామం నల్లబల్లెకు తీసుకువచ్చి, ముద్దనూరులోని సీఎస్ఐ చర్చి వద్ద నున్న శ్మశాన వాటిలో పోలీసులు తుపాకీతో గాలిలో పేల్చి అంత్యక్రియలు నిర్వహించారు.

ఘర్షణలో డ్రైవర్‌కు గాయాలు

దువ్వూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపాడు వెళుతున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ షేక్ మహమ్మద్ ప్రయాణికుడితో ఘర్షణ పడ్డారు. బస్సు నిండిపోయే విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగి ప్యాసింజర్ డ్రైవర్‌ను గాయపరిచినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని ఎంపిక



వల్లూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వల్లూరు కేజీబీవీ కళాశాలకు చెందిన దర్శ అనూష రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైంది. ఇంటర్మీడియట్ బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్న అనూష మైదుకూరులో మంగళవారం మేధా డిఫెన్స్ అకాడమీలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంది. హైజంప్‌లో ప్రతిభ చాటి మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాజీమునీసా, కళాశాల పీడీ రూతు, సిబ్బంది అనూషని అభినందించారు.

అభాగ్యురాలికి ఆశ్రయం

కాశినాయన అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వరికుంట్ల సమీపంలోని అటవీప్రాంతంలో ఉన్న యానాది కాలనీలో అడవిపై ఆదార పడిజీవించే లక్ష్మమ్మ అనే నిరుపేద వృద్ధురాలైన మహిళకు ఓబుళాపురంలోని వివేకానంద సేవాశ్రమ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామక్రిష్టారెడ్డి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. వృద్ధురాలికి నా అనే వారు (పిల్లలు లేరు, భర్త చనిపోయాడు) ఏవరూ లేరని, తినడానికి ఉండటానికి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు రామక్రిష్టారెడ్డికి తెలుపగా ఆయన మంగళవారం వివేకానంద సేవాశ్రమానికి ఆమెను తీసుకొచ్చి ఆశ్రయం కల్పించారు. ఈసందర్భంగా రామక్రిష్టారెడ్డి మాట్లాడుతూ ఏఆదరణలేని అభాగ్యులకు తమ సేవాశ్రమం ద్వారా ఉచితంగా ఆశ్రయం కల్పిస్తామన్నారు.

వృద్ధురాలిని మభ్యపెట్టి
బంగారు నగలు, నగదు అపహరణ



కొప్పర్తిలో దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

సీకేదిన్నె, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొప్పర్తి గ్రామంలో కోగటం సరస్వతమ్మ అనే వృద్ధురాలిని అగంతకులు మభ్యపెట్టి 10 తులాలు బంగారు నగలు, రూ.50 వేలుపైగా నగదు అపహరించినట్లు చింతకొమ్మదిన్నె సీఐ బాలమద్దిలేటి తెలిపారు. ఆయన అందించిన వివరాల మేరకు.. కోగటం సరస్వతమ్మకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు మగపిల్లలు, ఆడపిల్ల కాగా మగపిల్లలు హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుమార్తె, అల్లుడు కడప నగరంలో నివాసం ఉంటున్నారు. ఇంటి మిద్దె పైభాగంలో కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో ఉద్యోగం చేసే ఒక వ్యక్తికి అద్దెకు ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం దాదాపు రెండు గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు వచ్చి, ఇద్దరు బయట ఉండగా ఓ వ్యక్తి పెళ్లిపత్రిక ఇచ్చే క్రమంలో లోనికి వెళ్లి పై నుండే వ్యక్తి గురించి అడుగగా అతను ఈ సమయంలో ఉండరని తెలిపింది. అయితే వచ్చిన వ్యక్తి కార్డుపై పేరు రాసిస్తాను, పెన్ను ఇవ్వాల్సిందిగా అడుగగా అప్పటికే అన్నం తింటున్న ఆమె పెన్ను తెచ్చేందుకు తిరిగి లోనికి వెళుతుండగా వచ్చిన వ్యక్తి ఆమెతోపాటే లోనికి వెళ్లి ఆమె నోరు గట్టిగా మూసి పక్కనే ఉన్న బెడ్‌రూములోకి తీసుకెళ్లాడు. అదే సమయంలో బయట ఉండే ఇద్దరు వ్యక్తులు కూడా లోనికి ప్రవేశించి ఆమె చేతులు వెనక్కు కట్టివేశారు. అనంతరం ఆమెను బెదిరించి ఆమె వద్ద ఉండే నాలుగు బంగారు గాజులు, సరడు, రెండు ఉంగరాలు, రెండు జతల కమ్మలు, తాళిబొట్టు, బీరువాలో నుంచి రూ.50 వేలకుపైగా నగదు తీసుకెళ్లినట్లు తెలిపారు. ఒంటరి మహిళలు, వృద్ధులు లక్ష్యంగా పెట్టుకుని దుండగులు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని సీఐ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా, ఘటనా స్థలాన్ని డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి పరిశీలించినట్లు తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ.. కేసు నమోదు


మైలవరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూగూసానిపల్లెలో స్థల విషయమై టీడీపీలోని ఇరువర్గాలు ఘర్షణ పడినట్లు ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు...
గ్రామంలోని క్రాస్‌రోడ్డు వద్ద స్థల విషయమై వివేకానందరెడ్డితోపాటు మరో నలుగురు మరోవైపు సునీల్‌కుమార్‌తో పాటు గురుమోహన్‌రెడ్డి, మరికొందరు మాటమాట పెరిగి ఘర్షణ పడి రాళ్లు, కట్టెలతో దాడి చేసుకున్నారు. గాయపడిన వారిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జూదరుల అరెస్టు

ప్రొద్దుటూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఎర్రగుంట్ల రోడ్డు ఎకో పార్కు సమీపంలో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో ఏడు గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.81వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు.

నేషనల్ యూత్ వలంటీర్ల ఎంపికకు దరఖాస్తు చేసుకోండి

కడప స్పోర్ట్స్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఒక సంవత్సరం పాటు సమాజసేవ చేసే నిమిత్తం అక్టోబరు 1 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఆసక్తి గల యువతీ యువకులు నేషనల్ యూత్ వలంటీరుగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఇందులో పనిచేసేందుకు ప్రస్తుతం చదువుతున్న వారు, ఉద్యోగం చేస్తున్న వారు దరఖాస్తు చేసుకునేందుకు అనర్హులన్నారు. ఇది స్వచ్ఛంద సేవ మాత్రమే, ఉద్యోగం కాదని ఎంపికైన వలంటీర్లకు నెలకు రూ.5వేలు స్టైఫండ్ చెల్లిస్తారన్నారు. ప్రధానంగా ఎంపికైన వారు యువజన సంఘాల స్థాపన, క్రీడలు, ఆరోగ్యం అక్షరాస్యత, పారిశుధ్యం, లింగ వివక్ష తదితర సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యపరిచి ప్రచారం చేసే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. కనీసం పదో తరగతి విద్యార్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ పద్ధతిలో నేషనల్ కార్ప్స్ వెబ్‌సైట్‌లో ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు నెహ్రూ యువకేంద్ర కార్యాలయం కడపలో సంప్రదించాలన్నారు.



CHANGE OF NAME
MOHAMMED RAFIQ KHAN (OLD NAME) S/o. PATHAN HASSAN KHAN, D.NO.8/204, SAVAIPURA STREET, KADAPA, YSR KADAPA DIST, A.P., INDIA - 516001. Do hereby change my name to PATHAN MOHAMMED RAFIQ KHAN (New Name), Hence forth then now I may be called as PATHAN MOHAMMED RAFIQ KHAN.
AJC-249727

CHANGE OF NAME
I, THARIGOPULA MURALI S/o Late THARIGOPULA CHANGAIAH, resident of D.No.6/2, PVG PALLI, Pullampet Mandal, Annamayya District, A.P., hearby changed my Son's name as from THARIGOPULA SAATHIWK (Old name) To THARIGOPULA SATHVIK (New name)
AJC-000

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246743

పాసుపోర్టు పోయినది
మైలపల్లి గంగాదేవి భర్త మైలపల్లి రాము, D.No. 3/101, పి. కొత్తపల్లి విలేజ్, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్, పాసుపోర్టు నెం. S6248796, జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి పెనగలూరు బస్టాండుకు బైక్‌లో వెళ్తుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.
Ajc-000

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-249726

లెక్చరర్ కావలెను
Wanted Lecturer, Subject : Biology (బోటనీ, జువాలజీ రెండూ బోధించే లెక్చరర్ కావలెను) PVSRM Jr. College, Kamalapuram, Cell : 9866719554
Ajc-000

సర్వెంట్ కావలెను
సర్వెంట్ కావలెను. 10రోజుల క్రింద జన్మించిన ఇద్దరు పిల్లలు యొక్క ఆలనా పాలనా చూసుకొనుటకు అనుభవజ్ఞులైన ఆయా కావలెను. జీతం స్కేల్ 10 వేలు నుండి 12 వేలు వరకు, సెల్: 98497 94289
Ajc-245291

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

బహిరంగ ప్రకటన
ICICI Bank
సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.
బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన
బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను అక్టోబర్ 18, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758462002498	షేక్ ఖాదర్ మస్తానీ
758457000213	బతిని శ్రీధర్‌బాబు
శాఖ పేరు: ఆదోని	
068762019265	రాజు బోయ
068762018583	లక్ష్మన్న తలారి
068762019268	రాజు శేఖర్ జి
శాఖ పేరు: ఆళ్లగడ్డ	
440862000843	పిండి శివ
440862000844	మల్లారెడ్డి నాగప్రకాంత్
శాఖ పేరు: అమలాపురం	
044162009994	పొలవరపు దుర్గాదేవి
శాఖ పేరు: భీమవరం	
070462004460	వడుదూరి నాగేశ్వరరావ్
శాఖ పేరు: బొబ్బిలి	
395662000399	బేవర శ్రీనివాసరావ్
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284457000024	ఎస్ మునీర్ బాషా
శాఖ పేరు: చీరాల	
238662001809	కదుముల పాండు రంగారావు
శాఖ పేరు: డి.ముప్పవరం	
307062000730	గుమ్మల ప్రసాద్
శాఖ పేరు: దర్శి	
782962000466	మాచవరపు ఆంజనేయులు
శాఖ పేరు: డోన్	
794957000008	మన్నె సుదర్శన్ రావ్
శాఖ పేరు: గాజువాక	
110862005629	రామారావ్ గుండ
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363062004645	రావలి సుబ్బదేవి
శాఖ పేరు: గుంటూర్ - పట్నంబజార్	
058957000125	సంధ్య మ్యాచింగ్ సెంటర్
శాఖ పేరు: జంగారెడ్డిగూడెం	
053457000518	మంగెన సత్య దుర్గా చంద్రరావ్
053462018606	మంగెన సత్య దుర్గా చంద్రరావ్
053457000503	కృష్ణ జ్యోతి మంగెన
053457000517	కృష్ణ జ్యోతి మంగెన
శాఖ పేరు: జలకట్టు	
307462001444	రెంటల వెంకటేశ్
307462001437	పాలపర్తి వెంకటేశ్వర్లు
శాఖ పేరు: కనిగిరి	
069862012102	కర్నులపల్లి బాస్కర్ రెడ్డి
శాఖ పేరు: కొవ్వూర్	
377962003670	వేణు కుమార్ తాళ్ళూరి
శాఖ పేరు: కర్నూల్	
027957000651	సి పాండు రంగ
027962020180	మహ్మద్ రిజ్వాన్
027962019325	కురువ లక్ష్మణ
శాఖ పేరు: కర్నూల్ - సి క్యాంప్	
756762002112	దూదేకుల మునీర్ బాషా
శాఖ పేరు: మాచెర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003504	అంజిరెడ్డి అరికట్ల
శాఖ పేరు: మంగళగిరి	
384662001350	గాలి కొండా రెడ్డి

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: నాయుడుపేట	
069462009493	ఎ హరి ప్ర
శాఖ పేరు: నర్సరావుపేట	
067962023329	వినుకొండ హేమంత్
శాఖ పేరు: నారాయణపురం	
450057000028	యలిశెట్టి శ్రీనివాసు
శాఖ పేరు: నెల్లూర్ - స్టోన్‌హౌస్ పెట్	
789062000210	అన్నం సాయి శ్రావణి
శాఖ పేరు: నెల్లూరు - వేదయపాలెం	
250357000007	గోరిపటి ప్రదీప్ తేజ
శాఖ పేరు: ఓలేరు	
422162001679	దిద్ద ఈశ్వరాణి
శాఖ పేరు: ఒంగోలే	
131362008693	తాటికొండ సంజీవ్ రెడ్డి
శాఖ పేరు: పాలకొల్లు	
070562007064	రవి కుమార్ కొలబాతుల
శాఖ పేరు: పలమనేర్, ఆంధ్రప్రదేశ్	
363162002437	ఎ సమీర్
363162002208	రేవతి కె
363162002212	కె జి మోహన్ కుమార్
శాఖ పేరు: పంచలింగ	
306562001418	దేవ స్వామి
శాఖ పేరు: పార్వతీపురం	
070162016257	మండ సూర్యనారాయణ
శాఖ పేరు: పెద్ద టేకూర్	
285762000816	షేక్ చాంద్ బాషా
శాఖ పేరు: పెద్దాపురం	
067862013463	మహాలక్ష్మి బర్ల్‌దాస్
శాఖ పేరు: ప్రొద్దుటూర్	
067557000270	బోరెడ్డి పెద్ద వరదారెడ్డి
శాఖ పేరు: పుట్టూరు - ఆంధ్రప్రదేశ్	
200457000266	కె ప్రవీణ
శాఖ పేరు: రాజమండ్రి	
631557003611	పేపకాయల సీతారాము
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016201	ఆనల కొండలరావ్
శాఖ పేరు: రామచిల్లి	
440262000938	యెర్రంశెట్టి దుర్గారావ్
శాఖ పేరు: రణస్థలం	
744062001397	బెల్లా శ్యామల
శాఖ పేరు: రాయచోటి	
395757000037	కృష్ణం సంతోషి
శాఖ పేరు: శ్రీకాకుళం - అరసవల్లి రోడ్	
550162000006	కొనద రాజ్యలక్ష్మి
శాఖ పేరు: సూళ్లూరుపేట	
456457000036	పోలూరు యాదవ్
శాఖ పేరు: తెనాలి	
253157000106	నర్ర రమా మోహనరావ్
శాఖ పేరు: తెనాలి - చెంచుపేట	
532257000010	చీకటి చైతన్య
శాఖ పేరు: తిరువూర్	
395962001807	షేక్ ఇమామ్‌సాహెబ్
శాఖ పేరు: విజయవాడ	
630657004086	మద్దే కుమార్ పి
630662125006	దినేష్ బాబు కె
శాఖ పేరు: విజయవాడ - కె టి రోడ్	
534262000050	సయ్యద్ నిజాముద్దీన్
534262000051	సయ్యద్ నిజాముద్దీన్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
180362002743	దొసెపుడి శ్రీ చరణ్
180362002282	దొసెపుడి శ్రీ చరణ్
180362002748	శ్రీ చరణ్ దోసెపుడి
180362002889	నెరుసు శివ ప్రసాద్ రావ్
శాఖ పేరు: విశాఖపట్నం - సుజాతనగర్	
428262001324	జరీమునీస బేగం మొహ్మద్
శాఖ పేరు: విశాఖపట్నం - యందద	
479157000023	పాండురంగారావ్ పేదూరి
శాఖ పేరు: విశాఖపట్నం - మధురవాడ	
240562001562	తుంబలి దినేష్ పట్నాయక్
240557000004	కొత్తకోట మాలతి
శాఖ పేరు: విశాఖపట్నం - కుర్మనపాలెం	
437957000012	సిమ్మ సంతోష్ కుమార్
శాఖ పేరు: వోమంగి	
307262002683	పంచదార్ల వి వి సత్య శివ మణి కుమార్
శాఖ పేరు: ఒంటిమిట్ట	
211262001047	మద్దెల రమేష్ బాబు
శాఖ పేరు: వుయ్యూరు, ఆంధ్రప్రదేశ్	
375962002373	బగ్గిరాల మధు
శాఖ పేరు: యెర్రగుంట్ల	
131062006858	నాగేశ్వరరెడ్డి కొమ్మ
శాఖ పేరు: బెంగళూరు - కుదులు రోడ్	
722657000002	హేమంత్ కుమార్ పి
శాఖ పేరు: బెంగళూరు - మరతళ్లి	
141762004653	సి రెడ్డిప్రసాద్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - లంగర్‌హౌస్	
236457000015	అఫ్రీన్
శాఖ పేరు: హైదరాబాద్ - చందానగర్	
058862007424	దరుకుమల్లి మురళి కృష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - కొత్తగూడ	
176957000030	నగం రవి తేజ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డి నగర్	
007562021581	గణేష్ సాంబశివ రావ్
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003264	కుంచపు భార్గవి
శాఖ పేరు: కొరపల్లి	
220657000070	మందనపల్లి రాజేశ్వరరావ్
శాఖ పేరు: నర్సంపేట	
092162025097	బందారి ప్రభాకర్
శాఖ పేరు: రాబర్ట్‌సన్ పేట - Kgf	
784362000798	రమేష్ ఆచారి వి
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000350	మరికంటి పవన్ కళ్యాణ్
శాఖ పేరు: సిద్దిపేట	
069157000050	మర్రి మహేందర్
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262007094	బురుగుపల్లె శివకృష్ణ
శాఖ పేరు: ఉప్పల్	
222362001271	కె బాగ్యలక్ష్మమ్మ

తేది: 08.10.2025
ప్రదేశము: అనకాపల్లి, అన్నమయ్య, బాపట్ల, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూర్, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, వై.ఎస్.ఆర్, కరీంనగర్, ఖమ్మం, కూకట్‌పల్లి, మహబూబ్‌నగర్, మెదక్, మైలవరం.
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున



జస్టిస్‌పై దాడి హేయమైన చర్య

• టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి

కడపరూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఏపీపీ గంగిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని టీడీపీ లీగల్ సెల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కంటే సనాతన ధర్మమే గొప్పదని ప్రచారం చేసి ప్రజల మధ్య చిచ్చుపెడుతూ మత విభజనను, మత విద్వేషాన్ని రేపుతున్న సంస్థలు, పాలకుల తీరు వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇది వ్యక్తిపై దాడి కాదని న్యాయవ్యవస్థపై, భారత రాజ్యాంగంపై దాడి అని ఆందోళన వెలిబుచ్చారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం కడప బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు జిల్లా కోర్టులో విధులను బహిష్కరించారు. అనంతరం పలువురు న్యాయవాదులు ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దాడిని ఖండిస్తూ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బొగ్గుల గురప్ప నాయుడు, మాజీ ప్రభుత్వ ప్లీడర్ గడ్డ గురప్ప, సీనియర్ న్యాయవాదులు సంపత్‌కుమార్, పి.జయరామిరెడ్డి, షాన్‌బాషా, అనీఫ్ మహమ్మద్, కె.రామకొండయ్య, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

వాల్మీకి అందరివాడు: తులసిరెడ్డి

వేంపల్లె, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆదికవి వాల్మీకి అందరివాడు అని రామాయణ కావ్యం ద్వారా ప్రపంచ దేశాలను ప్రభావితం చేశారని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వాల్మీకి, జగద్గురు ఆదిశంకరాచార్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శనీయం, అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'ఇది రాజ్యాంగంపై దాడే'

కడప ఎర్రముక్కపల్లె, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి రాజ్యాంగంపై దాడేనని దళితమిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కడప నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, దర్యాప్తు సంస్థలను డిమాండ్ చేశారు.

రేనాటి వీరుడు వడ్డే ఓబన్న

కడప మారుతీనగర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నాటి స్వాతంత్ర్య పోరులో బ్రిటీష తెల్లదొరల దురాఘతాలపై తిరుగుబావుటా ఎగురవేసిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్నను ప్రజలు మరిచిపోరాదని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమణయ్య పేర్కొన్నారు. వడ్డే ఓబన్న వర్థంతి సందర్భంగా మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డెరలు ఎంతో వెనుకబడి ఉన్నారని, రాజకీయంగా ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది వి.బేబిరాణితో పాటు నాయకులు వెంకటసుబ్బయ్య, గంపావీరయ్య, టి.సుబ్బరాయుడు, సుబ్బయ్య, రామచంద్ర, వెంకటసుబ్బయ్య, గోపి, సుధాకర్, సుబ్బరాయుడు, శ్రీను, ఓర్సు ప్రసాద్, డి.శివ, వెంకటేశ్, రమణ, నాగరాజు పాల్గొన్నారు.

నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై బూటుతో దాడి చేయడం దారుణమని, నిందితుడికి ఉరిశిక్ష తీయాలని రాయలసీమ విద్యార్థి సమాఖ్య (ఆర్‌వీఎస్) రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్ డిమాండ్ చేశారు. మంగళవారం కడప అంబేడ్కర్ సర్కిల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి దిలీప్, నాయకులు మధు, భాస్కర్, అనిల్, కిరణ్ పాల్గొన్నారు.

వెండి హస్తాల బహూకరణ

పెండ్లిమర్రి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పొలతల మల్లేశ్వరస్వామి దేవస్థానంలో వెలసిన సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం కేజీ వెండి హస్తాలను బహూకరించినట్లు ఈఓ కృష్ణానాయక్ తెలిపారు. ఖాజీపేట గ్రామానికి చెందిన దాతలు భూపతి రమణమ్మ, ఆంజనేయులు దంపతులు అందజేశారన్నారు. టీడీపీ నాయకుడు శిరిగిరెడ్డి రాజారెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



VEHICLE FOR SALE		
VEHICLE NO.	VEH. DISCRIPTION	YEAR
AP39HD-3755	ETIOS D 4D GD DIESEL 5 SEATER	2016
AP39TY-0589	APE XTRA LDX+BS6 DIESEL	2021

AUCTION DATE 8.10.2025
SHRIRAM AUTO MALL INDIA LTD
GOSULA CIRCLE, OPP. DEVUNI KADAPA ARCH,
RAJAMPETA BYPASS ROAD, KADAPA DIST.
CONT. : 99591 99945













రూ.3కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఎమ్మెల్యే

కమలాపురం రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోగటం గ్రామ పంచాయతీలో ఎప్పుడూ లేని విధంగా రూ.3కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే పుత్తాక్రిష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కోగటం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వీధిలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలనేదే తమ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసుదేవరెడ్డి, ఖాదర్‌బాషా, దివాకర్‌రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, మస్తానయ్య, జంపాల నరసింహారెడ్డి, కోగటం ప్రతాప్‌రెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి, పుత్తానరసింహారెడ్డి

ఘనంగా పౌర్ణమి పూజలు

కడప కల్చరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): నగర బిల్టప్ సమీప విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారుజామున 9 పవిత్ర జలాలు నింపిన నదీ కలశాలతో అమ్మవారికి నవకలశ స్నపనం నిర్వహించారు. ఆ కలశాలతో 9 మంది దంపతులు ఆలయం చుట్టూ వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ మూడు ప్రదక్షిణలు చేసి అర్చకులకు అందించారు. ఆ 9 మహాపవిత్ర కలశాలతో అమ్మవారికి నవకలశ స్నపనం గావించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4.30 వరకు రాహుకేతు పూజలు చేశారు. తదుపరి 108 దీపాలతో 108 మంది ముత్తైదువలతో అష్టోత్తర దీపాలంకారసేవ కనుల పండువగా నిర్వహించారు.


పౌర్ణమి పూజల్లో మహిళలు, (ఇన్‌సెట్లో) అమ్మవారు

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి : ఎంపీపీ

చెన్నూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజనులో వరి సాగు చేసిన రైతులు ప్రస్తుతం వరి కోతలు చేస్తున్నారని అయితే ధాన్యం అమ్ముకునేటప్పుడు ధర తక్కువగా ఉండి రైతు నష్టపోతున్నాడని అలాంటి వారికి ప్రభుత్వం తెలిపిన మేరకు ధర అందించాలని ఎంపీపీ చీర్ల సురేశ్‌యాదవ్ కలెక్టరు శ్రీధర్ చెరుకూరిని కోరారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఎంపీపీ పలువురు రైతులతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు రామక్రిష్ణరెడ్డి, గంగాధర్రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

కడపక్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్‌రహిత సమాజమే లక్ష్యమని ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు తెలిపారు. కడప జిల్లా రూరల్ పరిధిలో గల వికలాంగుల కాలనీ యూపీహెచ్‌సీలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల గురించి వారు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఎవరైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా చట్టరీత్యా నేరమని గంజాయికి సంబంధించి విక్రయాలు జరిగితే 1972కి కాల్ చేసి సమాచారం చెప్పాలని పోలీసులు తెలిపారు. యూపీహెచ్‌సీ అనూష, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, నార్కోటిక్ సెల్ నుంచి ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ సిబ్బంది ఆయుబ్‌ఖాన్ పాల్గొన్నారు.

వైసీపీ నాయకులపై అక్రమ కేసులు

● ఎస్పీని కలిసిన కడప ఎంపీ అవినాష్‌రెడ్డి

కడప క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పులివెందుల వైసీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, జిల్లాలో నకిలీ మద్యం విక్రయాలు జరుగుతున్నందున వాటిపై చర్యలు తీసుకోవాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నచికేత్‌ను మంగళవారం కడప ఎంపీ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత కొంతకాలంగా నకిలీ కుంభకోణం చూస్తున్నామన్నారు. 5280 కోట్ల విలువైన అమ్మకాలు జరిగాయని ఆరోపించారు. మొలకలచెరువు, క్రిష్ణ జిల్లాల్లో అవినీతి బయటపడిందని తెలిపారు. ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయినా చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇలాంటి ప్రభుత్వానికా ఓటు వేసిందని ప్రజలు బాధపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

పులివెందుల రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించినట్లు పులివెందుల ఇన్‌చార్జి సాకే చరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఈ ఎన్నిక జరిగినట్లు చరణ్‌కుమార్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా గంగవరప్రతాప్, ఉపాధ్యక్షుడిగా రమేష్, అధికార ప్రతినిధి బాబు, మహిళా అధికార ప్రతినిధిగా నాగమునెమ్మ, ప్రధాన కార్యదర్శిగా చిన్నరాజు, కార్యదర్శి కిషోర్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచం.. శక్తి యాప్

కడప క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మహిళలకు రక్షణ కవచం శక్తి యాప్ అని శక్తి టీం మహిళా ఎస్ఐ శాంతమ్మ తెలిపారు. నగర శివార్లలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై.నాగరాజు, శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.




ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా అక్షరం - మీ ఆయుధం అనే నినాదంతో ప్రారంభమై అనతి కాలంలోనే ఆంధ్రుల అభిమానాన్ని చూరగొని పత్రికా రంగంలో ఒక నూతన ఒరవడి సృష్టించి, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


బి. అనురాధ, మండల తాహసీల్దార్, పెండ్లిమర్రి మం.
కె. నరసింహులు, డిప్యూటీ తాహసీల్దార్, పెండ్లిమర్రి మం.
వి. శ్రీనివాసులు, MRI, పెండ్లిమర్రి మం.
పి. చంద్రశేఖర్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు, పెండ్లిమర్రి మండలం

ఇట్లు, మండల డీలర్ల సంఘం





















అధికారులు స్పందించలేదని నిరసన



ఫ్లెక్సీతో నిరసన తెలుపుతున్న నాగేంద్రాచారి

పోరుమామిళ్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): తన ఇంటికి సంబంధించిన మెట్లు డ్యామేజీ చేస్తే వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించినా స్పందన కరువైందని నిరసిస్తూ నాగేంద్ర ఆచారి అనే వ్యక్తి రోడ్డుపై ఫ్లెక్సీ వేసుకుని నిరసన తెలిపాడు. దీంతో దాదాపు 20 నిమిషాల పాటు ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు అంతరాయం కలిగింది. పోరుమామిళ్లలోని శివాలయం వీధికి చెందిన నాగేంద్రచారి మంగళవారం పోలీసుస్టేషన్‌లో తనకు న్యాయం చేయలేదని నినాదాలు చేశాడు. ట్రాఫిక్‌స్తంభించడంతో పోలీసు అధికారులు అతనికి నచ్చచెప్పి పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించినందుకు కేసు నమోదు

రోడ్డుపై బైఠాయించి ప్రజలకు అసౌకర్యం కలిగించిన డి.నాగేంద్రాచారి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ డీఎన్ మూర్తి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం బాదుల్లా టీస్టాలు వద్ద రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ప్రజలకు అంతరాయం కలిగించినందుకు ఎస్ఐ కొండారెడ్డి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కేంద్రం ఉన్నా.. సంపద ఏదన్నా..?

- నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు
- కాగితాల్లోనే సంపద సృష్టి
- చెత్త నిర్వహణ లేక మంచాన పడుతున్న పల్లెలు
- అధికారులు చర్యలు చేపట్టాలంటున్న జనం



చెన్నమరాజుపల్లిలో అలంకారప్రాయంగా ఉన్న చెత్తసంపద కేంద్రం



ఖాళీగా దర్శనమిస్తున్న తడి, పొడి చెత్తలు వేరుచేసే తొట్లు

ప్రొద్దుటూరు రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన చెత్త సంపద సృష్టి కేంద్రాలు నిరుపయోగం గా దర్శనమిస్తున్నాయి. పేరుకే చెత్త సంనద కాని అక్కడ సంపద సృష్టి జాడ కనిపించడం లేదు. జిల్లా పంచాయతీ అధికారి మొదలు డీఎల్‌పీవో, ఎంపీడీవోలు ప్రతి ఒక్క అధికారి చెత్త నిర్వహణపై సమావేశాలు ఏర్పాటు చేసి ర్యాలీలు నిర్వహించడం మినహా ఎస్‌డబ్ల్యూపీసీ సెంటర్ల నుంచి సంపద సృష్టి అన్నది కాగి తాల్లోనే మిగిలిపోతోంది.

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి పంచాయతీకి లక్షలాది రూపాయలు వెచ్చించి చెత్త సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాలతోపాటు ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించేందుకు గ్రీన్ అంబాసిడర్లను నియమించి వేతనాలు అందిస్తున్నారు. కానీ ప్రొద్దుటూరు మండలంలో ఏ ఒక్క పంచాయతీలో కూడా చెత్త నుంచి సంపద సృష్టించే ప్రయత్నం జరుగడంలేదు. లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించినా షెడ్లు మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. ఇంటి నుంచి చెత్త సేకరణ కార్మికులు కేంద్రానికి తరలించకుండా ఆయా గ్రామాల రహదారుల వెంబడి కుప్పలు కుప్పలుగా పోస్తూ వాతావరణ కాలుష్యానికి కారకులవుతున్నారు. వారిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అధికమొత్తంలో వాతావరణ, పర్యావరణ కాలుష్యం అవుతోంది. దోమల బెడద అధికమై ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పల్లెలు విషజ్వరాల భారీన పడి మంచాన పడుతున్నాయి.

కేంద్రాలు ఇలా ఉన్నాయి

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రొద్దుటూరు మండల పరిధిలో 13 కేంద్రాలు, రాజుపాళెం మండలంలో 15 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు మండలంలోని సీతంపల్లె పంచాయతీలో స్థల వివాదంతో నిర్మాణం జరుగలేదు. నంగనూరుపల్లెలో ఎస్‌డబ్ల్యూపీసీ అసంపూర్తిగా మిగిలిపోయింది. గోపవరం, దొరసానిపల్లెలో నిర్మించిన ఈ కేంద్రాలకు రహదారి సమస్యలు వెంటాడుతున్నాయి. మిగిలిన కేంద్రాల్లో కనీసం సేంద్రియ ఎరువుల తయారీ కలగా మారింది. చాలా ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను రహదారుల వెంట, నదీ పరివాహక ప్రాంతాల్లో పడవేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని చెత్తసేకరణ కేంద్రాలను విని యోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరలో వానపాములు తెప్పిస్తున్నాం

సంపద సృష్టి కేంద్రాల్లో సేంద్రియ ఎరువుల కోసం త్వరలో వానపాములను తెప్పిస్తున్నాం. అనధికారంలోనే ఇక్కడి నుంచి సేంద్రియ ఎరువుల తయారీకి చర్యలు చేపడుతాం. చెత్త నిర్వహణ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తాం.

- రామాంజనేయరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, ప్రొద్దుటూరు

8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి

ప్రొద్దుటూరు , అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంఘటిత, అసంఘిత రంగ కార్మికులకు 8గంటల పని విధానాన్ని అమలుచేయాలని ప్రగతి శీల కార్మిక సంఘం గౌరవాధ్య క్షుడు శ్రీనివాసులరెడ్డి, అధ్యక్షుడు నాగేంద్రలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 4 వసచివాలయం వద్ద పీకేఎస్ ఆధ్వర్యంలో 13 గంట ల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ బిల్లులు తెచ్చి కార్పొరేట్లకు తివాచి పరిచి కార్మిక హక్కులను కేంద్రం కాలరాసిందన్నారు. కార్యక్రమంలో చైతన్య ఆటో యూనియన్ అధ్యక్షుడు రసూల్, మహిళా శక్తి రాష్ట్ర కార్యదర్శి వడ్ల లక్ష్మీదేవి, సీఎంఎస్ జిల్లా కన్వీనర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన చర్చి నిర్మాణానికి సహకరించాలి

కాశినాయన అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) అమగంపల్లె విచారణలోని పెద్ద చర్చి శిథిలావస్థకు చేరిందని నూతన చర్చి నిర్మాణానికి విచారణ పరిధి లోని అందరూ సహకరించాలని కడప డయాసిస్ బిషప్ డాక్టర్ సగినాల పాల్‌ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం అమగంపల్లెలో కొత్తగా నిర్మించిన గురునిలయంను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన ఆయనను విచారణ గురువు సగిలి థామస్ జూనియర్ ఆధ్వర్యంలో స్థానికులు బాణసంచా పేల్చుతూ యువతుల నృత్యాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నూతన చర్చి నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప డయాసిస్ వికార్ జనరల్ ఎండీ ప్రసాద్‌రావు, సావిశెట్టిపల్లె సర్పంచ్ ఎస్.వర ప్రసాద్, గురువులు థామస్, విజయరావు,ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో ఆర్మీ సెలెక్షన్స్

బద్వేలుటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రాచపూటి నాగభూషణం కళాశాలలో విద్యార్థులకు ఎన్‌సీసీలో శిక్షణ ఇస్తూ మంగళవారం ఆర్మీ ఎన్‌రోల్‌మెంట్ సెలెక్షన్స్ నిర్వహించామని కళాశాల పరిపాలన అధికారి వెంకటసాయిక్రిష్ణ అన్నారు. ఆ కళాశాల నుంచి 40మంది విద్యార్థులు ఆర్మీ ఎన్‌రోల్‌మెంట్‌కు సెలెక్ట్ అయ్యారని ఆయన తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో సూర్యనారాయణమూర్తి, లలిత్ బాబు, సుబేదార్, రూపేంద్రజిత్‌సింగ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్లకు సర్వీసులివ్వండి

దువ్వూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విద్యుత్ మోటార్లకు సర్వీసులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. దువ్వూరు మండలం చిన్నసింగనపల్లె గ్రామానికి చెందిన గంగిరెడ్డి నరసింహారెడ్డి, ఓబుళరెడ్డి, చెన్నారెడ్డి అనే రైతులు మాట్లాడుతూ ఈ విషయమై తహసీల్దారు సంజీవరెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు చెప్పారు. చిన్న సాకులు చూపి కనెక్షన్లు ఇవ్వకపోవడంతో వేసిన పంటలు నీరు లేక ఎండిపోయే పరిస్థితి ఉందని ఆందోళన వెలిబుచ్చారు.

ఆలయంలో అన్నదానం

కొండాపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌటిపల్లె కాశినాయన ఆలయం వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలోని గణపతి, అన్నపూర్ణేశ్వరి, కాశిరెడ్డినాయన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కూటమి ప్రభుత్వం రైతులను మోసగిస్తోంది

మైదుకూరు అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని మైదుకూరు మాజీ ఎంఎల్ఏ రఘురామిరెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి పంటను పరిశీలించి కృష్ణాపురం, అక్కులాయపల్లి, తిప్పిరెడ్డిపల్లి గ్రామాలలో ఉల్లి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఆయనతో తెలుపుతూ చేతికి వచ్చిన పంటలు అకాలవర్షాలతో దెబ్బతినడంతో తీవ్రంగా నష్టపోయామన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు లింగన్న, భరత్, షరీఫ్, తువ్వపల్లి రఘు,కిరణ్మయి పాల్గొన్నారు.

జీఎస్టీతో ఎన్నో ప్రయోజనాలు

మైలవరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 20 ద్వారా వినియోగదారులకు పన్ను తగ్గి కొనుగోలు సామర్థ్యం పెరుగుతుందని ప్రొద్దుటూరు డిప్యూటీ అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ బాబుల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని దొమ్మరనంద్యాల జడ్పీ హైస్కూలులో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ అనే నినాదం ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏసీటీవో పర్వీన్‌బాను మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆర్థికభారం పడుతున్నా ప్రజలకోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీఎస్టీ 20ను ప్రారంభించారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసమ్మ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.హరిమధుసూదనరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులఎంపిక

జమ్మలమడుగు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పట్టణంలోని పతంగే రామన్నరావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇండోర్ స్టేడియంలో మంగళవారం క్రీడాపోటీలకు సంబంధించి క్రీడాకారుల ఎంపిక జరిగింది. మండలస్థాయిలో ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 బాలబాలికల ఎంపికలో యోగా, చెస్, బ్యాడ్మింటన్ పోటీలను హెడ్మాస్టర్ శశికళ, ఎంఈవో చంద్రశేఖర్‌రావు ప్రారంభించారు. ఈ క్రీడల్లో పీడీలు , న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. దాదాపు 13 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు 8, ప్రైవేటు పాఠశాలలు 5 పాల్గొన్నట్లు వారు తెలిపారు. మండలస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు డివిజన్‌స్థాయిలో పాల్గొంటారని తెలిపారు.

ఉపాధి కూలీలు ఈకేవైసీ చేయించుకోవాలి

పోరుమామిళ్ల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలు ఈకేవైసీ తప్పక చేయించుకోవాలని ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి తెలిపారు. ముఖ చిత్ర హాజరు కోసం ప్రతి ఉపాధి కార్మికులు తమ గ్రామ పంచాయతీలోని ఫీల్డ్ అసిస్టెంటును సంప్రదించి ఫొటో, వారి మొబైల్‌లోని యాప్ ద్వారా తీసుకోవాలన్నారు. మండలంలో 19,345 ఉపాధి కూలీలుంటే ఇప్పటి వరకు 4121 మందికి ఈకేవైసీ పూర్తి చేశామన్నారు.

మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన

గోపవరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బేతాయపల్లెలో మండల వ్యవసాయాధికారి విజయరావు ఆధ్వర్యంలో కడప రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి పద్మజ మట్టి నమూనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భూమిలో కొన్ని పోషకాలుంటాయని, అవి కాకుండా ఎరువులు వాడితే పెట్టుబడి తగ్గించుకుని ఆదాయం పెంచుకునే దిశగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఓబయ్య, వీఏఏ సుప్రియ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కొండాపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): అశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటరమణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆశావర్కర్లతో కలిసి వారి సమస్యలపై స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ సాంబశివారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరావు, రాధా, తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేట వాసికి అవార్డు

ఖాజీపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఖాజీపేట మండలం అప్పనపల్లె గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషియల్ యాక్టివిటీస్, రూరల్‌డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించినందుకు మా సంస్థకు అవార్డు అందజేయడం జరిగిందన్నారు.

పాడి రైతులు సద్వినియోగం చేసుకోండి

జమ్మలమడుగు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గోకులం షెడ్లను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అంబవరం గ్రామ పంచాయతీ పరిధిలో గోకులం షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చిటిమిటి చింతల గ్రామంలో గోకులం షెడ్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శివారెడ్డి ఏపీడీ రామలింగేశ్వరరెడ్డి, ఏపీవో పద్మారాణి, కూటమి నేతలు పాల్గొన్నారు.

వాల్మీకి రామాయణమే మనందరికీ ఆదర్శం



వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వరద

ప్రొద్దుటూరు , అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి రామాయణమే నేటికి మనందరికీ ఆదర్శ గ్రంథమని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని కొత్తపల్లె సర్కిల్లో ఉన్న వాల్మీకి మహాముని విగ్రహానికి పూల మాల వేసి ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి మార్కెట్ యార్డు వరకు వాల్మీకి బోయలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతంలో ఆదికవిగా రామాయణం అనే గొప్ప ఇతిహాసాన్ని రచించి భారతీయ సమాజానికి కుటుంబ విలువలు సామాజిక విలువులు ప్రచారం చేసాడన్నారు. వాల్మీకి ఆశ్రమం నేపాల్ లోని చిత్వాన్ నేషనల్ పార్కులో ఉందని అక్కడే రామయణం రాసినట్లు భారతీయులు నమ్ముతారన్నారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, వాల్మీకి బోయ సంఘం నాయకులు ఆంజనేయులు మల్లికార్జున బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు, కొత్తపల్లె సర్పంచ్ శివచంద్రారెడ్డి, టీడీపీ నాయకులు బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి ఘన నివాళులు



వాల్మీకి విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆది, పక్కన భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో అన్నదమ్ముల అన్యోన్యతకు రామాయణం మార్గదర్శకమన్నారు. 500 సంవత్సరాలుగా ఉన్న అయోధ్య సమస్యను ప్రధాని నరేంద్రమోదీ పరిష్కరించి ఆలయం నిర్మించి బాలరాముడిని ప్రతిష్ఠించారని తెలిపారు. వాల్మీకులను ఎస్టీలో చేర్చేందుకు ఇప్పటికే పార్లమెంటులో చర్చ జరిగిందని, తాను కూడా మాట్లాడటం జరిగిందన్నారు. భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మార్కెట్‌యార్డు చైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, కొర్రపాటి భాగ్యమ్మ, మద్దులేటి, మదార్‌వలి, వాల్మీకి సంఘం అధ్యక్షుడు పెద్దకంబయ్య, కమిటీ నాయకులు వెంకటేషు, నాగార్జున, సుధాకర్, రామచంద్రుడు, సుబ్బరాయుడు, బిర్రు సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కొండాపురంలో: మండలంలోని సంకేపల్లె గ్రామంలో మహర్షి వాల్మీకీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాల్మీకీ సంఘం నేతలు వాల్మీకీ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామయణాన్ని రచించిన వాల్మీకీ అందరికి ఆదర్శప్రాయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకీ సంఘం నేత గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసినవారిని శిక్షించాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాలమహానాడు నాయకులు

ప్రొద్దుటూరుటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని మాలమహానాడు రామాజివర్గం జాతీయ అధ్యక్షుడు రామాజి ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి నిరసనగా మంగళవారం పాత బస్టాండులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సనాతనం ధర్మం పేరుతో ప్రజల మధ్య ఉద్వేగాలు నాటుతున్నారని వాటికి స్వస్తి చెప్పకపోతే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఏర్పడుతాయన్నారు. కార్యక్రమంలో సృజన శ్రీను, నరసింహులు, సంఘటి పుల్లయ్య, రామారావు, ధాత్రి లక్షుమయ్య, మోహన్, యేసురత్నం, అరుణ్‌కుమార్, నాగేంద్ర, వీర తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

బద్వేలులో: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడిచేసిన న్యాయవాది రాకేష్‌కిశోర్‌ను కఠినంగా శిక్షించాలని సీపీఐఎంఎల్‌పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆమేరకు మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ మెంబర్ చంద్రశేఖర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చాంద్‌బాష, దళిత, ప్రజాసంఘాల నాయకులు జకరయ్య, నారాయణ తదితరులు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తిపైనే దాడులకు పాల్పడుతుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్ఎస్ఎస్ ఆగడాలు అధికమయ్యాయని ఇందులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కేశవ, పిచ్చయ్య, సీపీఐఎంఎల్ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది బూటు విసరడం సరైన పద్ధతి కాదని మానవ హక్కుల సంఘం నాయకులు గంగన్న, ఫణిరావు తెలిపారు. మంగళవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ ఏదైనా చట్టపరంగా చూడాలే కానీ న్యాయస్థానాన్ని అవమానించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇది మాయని మచ్చని అన్నారు.



బ్ర,,మఠంలో ధర్నా చేస్తున్న సీపీఎం నేతలు

బ్రహ్మంగారిమఠంలో: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామక్రిష్ణ గవాయ్‌పై రాకేష్ కిశోర్ అనే న్యాయవాది కోర్టులో అందరి సమక్షంలో బూటుతో దాడి చేయడాన్ని ప్రజాస్వామికవాదులు, మానవతావాదులు ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం అంబేడ్కర్ విగ్రహం ముందు సీపీఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చెండ్రాయుడు, నారాయణ, చెన్నయ్య, ఆది జాంబవ అరుంధతీ అన్నదాన సత్రం చైర్మన్ చలపతి, సీపీఎం మండల కమిటీ సభ్యులు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించి మైదుకూరును కాపాడండి



నీటిలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

మైదుకూరు రూరల్,అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) పట్టణంలో ఆక్రమణలు తొలగించి మైదుకూరు ప్రజలను కాపాడండి అంటూ సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అకాల వర్షాల వలన స్థానిక ఎర్ర చెరువు అలుగు నుంచి వస్తున్న నీరుతో పొట్టి శ్రీరాముల సర్కిల్ వద్ద రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో మంగళవారం సీపీఎం నాయకులు రోడ్లపై పారుతున్న నీళ్లలో నిలిచి నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలువలపై కొందరు పూడికలు తీయకుండా అడ్డుకోవడంతోనే నీరు రోడ్లపైకి వస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గురవయ్య, జహంగీర్, హుసేన్, శివ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా పోస్టులపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థినులకు సూచనలిస్తున్న సీఐ రమణా రెడ్డి

మైదుకూరు అక్టోబరు7(ఆంధ్రజ్యోతి):సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపైన అప్రమత్తంగా ఉండాలని మైదుకూరు సీఐ రమణారెడ్డి సూచించారు. మంగళవారం మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తూ సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి పరిచయాలు నిజం కాదని, మీకు సంబంధించిన ప్రతి విషయాన్ని తల్లిదండ్రులకు తెలపాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.







ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
ప్రొద్దుటూరు - A.C.O.: 99854 11466 | జమ్మలమడుగు - S.R.: 94404 72816 | మైదుకూరు - S.R.: 91334 42886 | బద్వేల్ - S.R.: 99666 83437 | D.C.M. : 99854 11184